AIJRELPLS VOLUME 8, ISSUE 5 (2023, SEP/OCT) (ISSN-2456-3897)ONLINE
Anveshana's International Journal Of Research In Education, Literature, Psychology And Library Sciences

# రైతు జీవితం పూర్వపరాలు

**KARTHEEK KUKKALA**
**Research scholar**
**Dept of Telugu**
**Sunrise University-Alwar**

**DR. G. YOHAN BABU**
**Research Supervisor**
**Dept Of Telugu**
**Sunrise University- Alwar**

## నైరూప్య

"రైతు జీవితం పూర్వపరాలు" ఎందుకు కురిస్తున్నారు, అవనిలా వ్యాసం వివరించడం ముందు సాధ్యము. ఈ విషయంలో ఉన్న ప్రముఖ పూర్వపరాలు అనేక ఆదరణీయ ఆశయాలతో భరించబడుతుంది. రైతులు వ్యవసాయంలో అవసరమైన మూలాలను పెంచుకోవడం, వితరణ విధానాలు, పూర్వపరాలు, సంఘటనలు, మార్కెట్ ప్రతిష్ఠానులు, ముందుకు వచ్చే అవసరాలు, వ్యవసాయ తాత్కాలికతలు, రైతు అధికారాలు, మరియు ప్రభుత్వ నీతులు మొదలుతున్నాయి. ఈ విషయాలను పూర్వపరాలాగా పరిగణించడం కన్నా పూర్వపరాలను అధ్యయనించడం రైతు జీవితానికి అత్యంత ముఖ్యంగా ఉంది. రైతు జీవితం పూర్వపరాలు అనే విషయం గురించి పూర్వపరాల వివరణ చేసే విధంగా వ్యాసం రచించడం వాటి పరిప్రేక్ష్యను తెలుపుతుంది.

## పరిచయం

భారత ఉపఖండములోని ఏ నవీన రాతి యుగపు క్షేత్రము క్రీ.పూ. 7000-6000 సంవత్సరాల కంటే పురాతనమైనది కాదు. దక్షిణ తూర్పు ప్రాంతాలలో కనుగొన్న కొన్ని క్షేత్రాలు క్రీ.పూ. 1000 సంవత్సరాల కాలం వాటివే. అయితే నవీన రాతి యుగపు ప్రధాన కాలం మాత్రం క్రీ.పూ 4000 – 800 మధ్యలో ఉంది. తొలి నవీన రాతి యుగపు ప్రజలు ప్రధానంగా పశువుల కాపరులు. వారికి సంచార ఆర్థిక వ్యవస్థ ఉండేది. అయితే తదుపరి నవీన రాతి యుగపు వలస దారులు క్రమంగా వ్యవసాయ దారులుగా మారతారు. వివిధ రకాల పంటలను పండిస్తూ వృత్తాకారము లేదా చతుర్భుజా ఆకరంలో ఉండే గృహాలలో నివశించారు.

భారత ఉపఖండములోని తొలిజాత వ్యవసాయ నెలయాలు సింధునదీ వ్యవస్థకు పశ్చిమాన ఉన్న ప్రాంతం నుండి వచ్చాయి. తొలి స్థిర గ్రామ నివాసం క్రీ.పూ.6000. ఈశాన్య బైలూచిస్థాన్ లోని మెహర్గాధ్. నవీన రాతియుగపు వలస దారులు రాయిపై పూర్తిగా ఆధారపడటం వల్ల కొండ ప్రాంతాలను దాటి దూరంగా వెళ్ళలేక పోయారు. ఈ కాలమంతా క్రీ.పూ.5000-3000. ఉపఖండంలో మరెక్కడా స్థిర వ్యవసాయ సముదాయలు లేవన్న విషయాన్ని మనం గుర్తు పెట్టుకోవాలి. నవీన రాతియుగపు పరివర్తనలో సాంకేతిక విప్లవం చాలా తక్కువగా వున్న భూమి వినియోగంలో మాత్రం గుణాత్మక మార్పులు వచ్చాయి. మానవులు ఆహారాన్ని సేకరిస్తూ జంతువులను వేటాడుతూ వేలాది సంవత్సరాలు జీవించగలిగి నప్పుడు పశుపోషణ, వ్యవసాయం చేపట్టాలని అవసరం వారికి ఎలా ఏర్పండింది? ఎట్టకేలకు ప్రజలు గ్రామ జీవితానికి అలవాటుపడి పశుపోషకులుగాను, రైతులుగానూ స్థిరపడిపోయారు. స్థిరనివాసం పశుపోషణ, వ్యవసాయ ప్రక్రియ పశ్చిమోత్తర సరిహద్దులలో తొలుత సంభవించడం యదృచ్ఛికమే కాదు. మెహర్ద్ లలో ప్రక్రియ పరిపూర్ణమైనది.

**భాతరదేశంలో వ్యవసాయం - పూర్వపరాలు**

భారతదేశంలో వ్యవసాయం ఒక ఆర్థిక కార్యకలాపరిది పురాతనమైన వృత్తి. అనేక సంవత్సరాలుగా సాగుతున్న వ్యవసాయం భౌతిక పరిసరాల వలన మార్పునకు గురవుతున్నది. వాణిజ్య వ్యవసాయం కంటే జీవనాధార వ్యవసాయం భిన్నమైనది. ప్రస్తుతం మనదేశములో జీవనాధా వ్యవసాయం, వాణీజ్యయ వ్యవసాయం అమలులో ఉన్నాయి. గ్రామీణులు రెండిటిపై ఆధార పడి జీవనం సాగిస్తునారు. ఈ క్రమంలోనే శాస్త్రీయ ఆవిష్కరణలను అంది పుచ్చుకొన్నారు.

**వ్యవసాయ రకాలు:**

ఈ జీననాధార వ్యవసాయం రెండు విధాలు. సాధారణ జీవన వ్యవసాయం సాంద్రజీవన వ్యవసాయం. సాధారణ జీవన వ్యవసాయం అన్నది చిన్న కమతాలలో పురాతన పనిముట్లు అయిన పార, గుల్లకర్ర సహాయంతో కుటుంబానికి మాత్రమే పరిమితమైన పద్ధతి. ఈ రకమైన వ్యవసాయ విధానంలో పంటల పెరుగుదల ఋతుపవనాల మీద

భూమిలోని పోషక పదార్థాలమీద అనుకూలమైన పరిస్థితులపైన ఆధారపడి ఉంటుంది. దీనిని నరుకు, కాల్చు వ్యవసాయం లేదా పోడు వ్యవసాయం అంటారు.

**సాంద్ర జీవనాధార వ్యవసాయం:**

సాంద్రజీవనాధార వ్యవసాయం ప్రధానంగా అధిక జనసాంద్రత గల ప్రాంతాలలో అమలులో ఉంది. ఇది అధిక వ్యవసాయ శ్రామికులను అత్యధిక జీవ రసాయనిక ఎరువులు, నీటిపారుదలను ఉ పయోగించుకొని అధిక దిగిబడి సాధించే వ్యవసాయ విధానంగా గుర్తింపు పొందింది. ఈని నిర్వహణ ఖర్చు ఎక్కువవుతుంది.

**వాణిజ్య వ్యవసాయం:**

ఇక వాణిజ్య వ్యవసాయం అన్నది అధిక దిగుబడి కొరకు ఆధునిక ఉత్పాదకాలను విరివిగా ఉపయోగించి చేసే పంట. అధికదిగుబడి నిచ్చే విత్తానాలు, రసాయనిక ఎరువులు క్రిమిసంహారక మందులు, తెగులునివారణ మందులు మొదలగు వాటిని ఉపయోగించడం ఈ వ్యవసాయం ప్రత్యేకత గా పేర్కొనవచ్చు. వ్యవసాయ పంటలు ఐతువుల మీద ఆధారపడి ఉ ంటాయి.మన దేశంలోని శ్రామికులలో సగం మదికి పైగా వ్యవసాయము దాని అనిబంధ కార్యక్రమాలలో పనిచేస్తున్నారు. వ్యవసాయ రంగములో స్త్రీ, పురుషులలో స్త్రీలకే ఎక్కువ ఉపాధి కల్పించబడుతంది. దాదాపు 70% మహిళా కార్మికులు వ్యవసాయ రంగంలో నిమగ్నమై ఉన్నారు. వీరుని వ్యవాయదారులుగా, వ్యవసాయ కూలీలుగా అనే రెండు వర్గాలుగా విభజింపవచ్చు.

**ప్రభుత్వ చర్యలు:**

భూ సణస్కరణలే కాకుండా భారత ప్రభుత్వం అనేక విధాన పరమైన నూతన మార్పులను ప్రవేశ పెట్టింది. వీటిని మూడు దశలలో గమనించవచ్చు. 1950-65, 1966-90, 1991 తరువాత దశగా పేర్కొనవచ్చు. ఈ క్రమంలో చూసినపుడు ప్రతీ దశలోను భారత వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి.

**మొదటి దశ:** 1950-65 మధ్య కాలంలో భారత ప్రభుత్వం నీటిపారుదల సౌకర్యాలు, విద్యుత్ ప్రాజెక్టుల మీద ఎక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టింది. నీటిపారుదల వ్యవసాయం కోసం విద్యుత్ శక్తి ఉత్ప కొరకు బహుళార్ధ సాధక పథకాలు అయిన భాక్రానంగల్ పంజాబ్, దామోదరలోయ పశ్చిమ బెంగాల్, పథకం, హిరాకుడ్ ఒరిస్సా,

నాగార్జునసాగర్ ఆంధ్రప్రదేశ్, గాంధీనగర్ మధ్యప్రదేశ్ మొదలైన ఆనకట్టలు నిర్మించడం జరిగింది. నికర సాగు భూమి, నీటిపారుదల వసతి కలిగిన భూమి విస్తీర్ణం పెరగటం వలన పంటదిగుబడి పెరిగింది.

**రెండో దశ:** రెండవ దశలో పరిశోధన కేంద్రాలను, విదేశాలలో ఆవిష్కరించిన నూతన విత్తనాలను ప్రభుత్వం వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టింది. ఈ సరికొత్త విత్తనాలను 'అధిక దిగుబడి విత్తనాలు' అంటారు. దీనితో బాటు రసాయనిక ఎరువుల వినియోగం, ట్రాక్టర్ మొదలైన యంత్రాల వినియోగం, నీటిపారుదల సదుపాయాలను కల్పించుకోవడం జరిగింది. రైతులకు ఋణసదుపాయాన్ని అందిచుటకు గ్రామీన ప్రాంతాలలో అనేక సహకార బ్యాంకులను స్థాపించి ఋనాలను అందించారు.

**మూడో దశ:** మూడవ దశలో భారతదేశంలో రైతులు తమ ఉత్పత్తులను భారత ఆహార సంస్థ ద్వారా ప్రభుత్వానికి దేశీయ మార్కెట్టులోనే విక్రయించారు.అలాగే ప్రకల ఆహార పదార్థాల కొనుగోలుకు దేశంలోని మార్కెట్లపై ఆధారపడ్డారు. వ్యవసాయ ఉత్పాదకాలలో విదేశీ వ్యాపారం అనుమతించబడలేదు. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిని ప్రత్యేకించి ఆహార ధాన్యాలను నిషేదించారు. దిగుమతులను కూడా అనుమతించలేదు. కొరత ఏర్పడిన సందర్భంలో కేవలం ప్రభుత్వానికి మాత్రమే దిగుమతి చేసుకొనే హక్కు ఉండేది.

**ఆహారభద్రత:**

స్వసాధారణంగా ఒకదేశం యొక్క ఆహారభద్రత వ్యవసాయ రంగం మీద ఆధార పడి ఉంటుంది. అంతే కాకుండా దేశ ఆహార భద్రతకు వ్యవసాయరంగం భరోసానిస్తుంది. పరిశ్రమలకు కావాల్సిన కొన్ని ముడి పదార్థాలను కుడా వ్యవసాయ రంగం అందిస్తుంది. లక్షలమంది ప్రజల జీవనంలో భాగస్వామ్యమైన వ్యవసాయం అధిక సంఖ్యా ప్రజలకు ఉపాధిని కల్పిస్తుంది. ఇటువంటి వ్యవసాయంలో భాగంగా పండించే పంటల పెరుగుదల, ఉత్పాదకతా ఆ ప్రాంత శీతోష్ణస్థితిపై ఆధారపడి ఉంటుంది. ఇ వాస్తవం భూగోళంలోని అన్ని దేశాల రైతులకు అన్వయిస్తుంది.

**ఋతుపవన వ్యవసాయం:**

భారతదేశ వ్యవసాయం పూర్తిగా ఋతుపవన వ్యవస్థపై ఆధారపడి ఉంది. భారతదేశ వ్యవసాయం ఎక్కువగా వర్షాధార వ్యవసాయం. ఋతుపచనాలు సక్రమంగా సంభవించి

వర్షపాతం పుష్కలంగా కురిస్తే ఆ సంవత్సరంలో పంటలు బాగ పండుతాయి. అదే వర్షపాతం సక్రమంగా పడని సంవత్సరంలో పంటలు బాగా పండక నష్టాలకు గురయ్యే అవకాశం ఉంది. అందుకే భారతదేశ వ్యవసాయాన్ని ఐతుపవనాలతో జూదంవంటిదిగా పేర్కొనవచ్చు.

**ప్రకృతి విపత్తులు:**

ఋతుపవనాల వ్యవస్థ ప్రభావం వలన సంభవించే అనిశ్చిత వర్షపాతం వలన కరువు, వరదలు వంటి ప్రకృతి విపత్తులు సంబవించటం జరుగుతుంది. సంవత్సరంలో పడవలసినంత వర్షపాతం పడని స్థిని అనావృష్టి అంటారు. దీనివలన ఏర్పడే పరిస్థితులు కరువు. సంవత్సరంలో పడవలసినంత వర్షపాతం కంటే ఎక్కువ వర్షపాతం పడే స్థితిని అతివృష్టి ఆంటారు.

**తీసుకోవాల్సిన చర్యలు:**

ఆహారధాన్యాల కొరత, సాగునీరు, త్రాగునీరుకు కొరత ఏర్పడటం కరువు వలన కలుగు ప్రధాన ప్రభావాలు. వీటిని అధిగమించుటకు ఈ క్రింది చర్యలు తీసు కోవాల్సిన అవసరం ఉంది. ఆహార ధాన్యాలను నిలువచేసి ప్రజాపంపిణి వ్యవస్థ ద్వారా కరువు కాలంలో సరఫరా చేయడం, భూగర్భ జలాల స్థాయి మెరుగు పరచుటకు తగు చర్యలు తీసుకోవడం వలన కరువు ప్రభావాన్ని అధిగమించవచ్చు. లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురై తీవ్ర పంట, ఆస్థి, ప్రాణ నష్టం జరగటం అనేవి వరదల వలనకలు ప్రధాన ప్రభావాలుగా పేర్కొన వచ్చు. ఆనకట్ట నిర్మించడం, నదుల అనుసంధానం, నదీ పరివాహక ప్రాంతాలలో నివాసాలను ఖాళీ చేయించడం వంటి చర్యలు ద్వారా వరదలవలన సలుగు నష్టాలను నివారించ వచ్చు.

**స్వాతంత్ర్యానికి పూర్వ పరిస్థితులు కరువు:**

భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు కరువులు అంటే ఆహార కొరత తీవ్రంగా ఉండే పరిస్థితులు ఉండేవి. పెద్ధ ఎత్తున ఆకలి చావులకు కారణమయ్యేవి. ఉదాహరణకు 943-45 సంవత్సరాలలో బెంగాల్ కరువు వలన బెంగాల్, అస్సాం, ఒడిస్సాలలో 30-50 లక్షల మంది ప్రజలు చనపోయారని చరిత్ర చెబుతుంది.

**ఆహార ధాన్యాల ఉత్పత్తి:**

వ్యవసాయ వైవిధ్యీ కరణ ఆహార ధాన్యాల ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది. ఆహారేతల పంటలకు వనరులను మళ్ళించటం వల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గవచ్చు. తలసరి ఆహార ధాన్యాల లభ్యతలో యూరప్ 700 గ్రాములు, అమెరికాలో 800 గ్రాములు వినియోగిస్తున్నది. ఈ రెంటింతో పోలిస్తే భారతదేశ వినియోగం చాలా తక్కువగా ఉందని గణాంకాలు చెబుతున్నాయి. ఆహార ధాన్యాల భద్రత విషయంలో ఆందోళన కలిగించే అంశమని పరిశోధకులు అంటున్నారు. పేదకుటుంబాల వళ్ళు శరీరిక సష్టం చేస్తారు. శక్తి కోసం వాళ్ళు ఎక్కువగా ఆహార ధాన్యాల పైన్నే ఆధారపడిఉన్నారు. కాబట్టి ఆహారధాన్యాల ఉత్పత్తితో బాటు ఇతర ఆహార పదార్ధల ఉత్పత్తి పెంచేలా మన వ్యవసాయ విధానం ఉండాలి.

**ఆహారం-అందుబాటు:**

ఆహార భద్రతలో అతి ముఖ్యమైన మరో అంశం ఆహారం అమదుబాటు. ఆహార ధాన్యాలు, ఇతర పదార్థాలు ఉత్పత్తి చేసినంత మాత్రనా ఉండాలి. కనీసంగా అవసరమైన ఆహారం ప్రతీ ఒక్కరికి అందుబాటులో ఉండాలి. రోజుకు పట్టణ ప్రాంతాల్లో 2000 కాలరీలు, గ్రామీణ ప్రాంతాల్లో అట్టడుగు వర్గాల ప్రజలు కేవలం 624 కాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని మాత్రమే వినియోగిస్తున్నారు.

**ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు:**

తక్కువ కాలరీల వినియోగానికి ముఖ్య కారణం ప్రజల కొనుగోలు శక్తి తక్కువగా ఉండటమేననవచ్చు. ఆహారం కొనడానికి సరిపడా ఆదాయం ప్రజలకు ఉండటం లేదు. పేదరికం, నిరుద్యోగం, ప్రజాసదుపాయాలు వంటి వాటిని దీనికి కారణాలుగా పేర్కునవచ్చు. 2013లో భారత ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టం అనే ఒక కొత్త చట్టం చేసింది. ఇది ప్రజలకు ఉ న్న ఆహారాన్ని పొందే హక్కుకు చట్ట బద్ధతనిచ్చింది. భారతదేశంలోని మూడింట రెండు వంతుల జనాభాకు ఇది వర్తిస్తుంది.

**వ్యవసాయం వివిధ ఉత్పత్తులు:**

వ్యవసాయక దేశమైన భారతదేశంలోని శ్రామిక శక్తిలో మూడింటా రెండు వంతుల మందికి వ్యవసాయం దాని అనుబంధ కార్యక్రమాల ద్వారానే జీవనాధారం లభిస్తుంది. భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నుము వంటింది. అమదుచేతనే మన పంచవర్ష

ప్రణాళికల ప్రారంభం నుంచి వ్యవసాయరంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వబడింది. ఆ తర్వాత దేశంలో పారిశ్రామికరంగం తదితర ఆర్థిక కార్యక్రమాలు అభివృద్ధి చెందటంలో స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా తగ్గుతూ ఉన్నది. అయినప్పటికి భారతదేశ జనసంద్రంలో గ్రామాలలో నివశించే నాలుగింట మూడు వంతుల మందికి సంబంధించిన నిజ ఆదాయం జీవన ప్రమాణాల అభివృద్ధిలో వ్యవసాయ రంగం ఈ నాటికి కీలక పాత్ర పోషిస్తుంది.

**భారతదేశము- అభివృద్ధికి అవకాశాలు:**

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి వ్యవసాయ విప్లవాన్ని తీసు రావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పంచవర్ష ప్రణాళికల్లో ముఖ్యంగా మొదటి, రెండు ప్రణాళికల్లో నీటి పారుదలకు వ్యవసాయభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడింది. తత్ఫలితంగా అనేక కొత్త నీటి పారుదల పథకాలు ప్రవేశపెట్టబడ్డాయి. వ్యవసాయోత్పత్తి పెంచడానికి ముఖ్యంగా ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచటం ద్వారా ఆహార సమస్యను తీర్చడం మరియు వీలైనంత మేరకు ఆహార ధాన్యాల దిగిమతులను తగ్గించుటకు అనేక వ్యవసాయాభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టబడాయి.

**హరిత విప్లవం:**

పంటల ఉత్పత్తి పెరుగుదలకై అధిక దిగుబడి రకాలను అభివృద్ధి చేయటమే హరిత విప్లవం. ఆహార కొరత, ఆకలి, పౌష్టికాహార లోపాలు వంటి సమస్యలను అధికమిచుట ద్వారా దేశంలో వ్యవసాయ రంగంలో స్థాలంగా మార్పు తీసుకురావడమే హరిత విప్లవం ప్రధాన లక్ష్యం. దేశంలోని వ్యవసాయ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకొనుటలోను, జీవన ప్రమాణాన్ని పెంచి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పేదరికాన్ని తొలగించటంలోనూ దేశ సంపూర్ణ ఆర్థికాభివృద్ధికి దోహదం చేయడానికి, వ్యవసాయ అడ్డంకులు తొలగించటంలోనూ ఈ నూ్యతన వ్యవసాయ పద్ధతి సహాయపడగలదని ఆశించబడింది. భారతదేశంలో ఎంపిక చేయబడిన పంటల అభివృద్ధి చిరుధాన్యాలకు 1960వ సంవత్సరంలోను, గోధుమకు 1963-64 సంవత్సరం లోను, వరి పంటకు 1965వ సంవత్సరంలోనూ మొదలైంది. 1965-66వ సంవత్సరం ఖరీఫ్ పంట కాలంలో సంకరత్సవసాయం పూర్తిగా అమలుచేయబడింది. తదుపరి ఈ నూతన

వ్యవసాయం విధానం దేశమంతటా ప్రసిద్ధి చెంది హరిత విప్లవం విజయవంతమైన దేశంలో చెప్పుకోదగినంత స్థాయిలో వ్యవసాయాభివృద్ధి జరిగింది.

**వ్యవసాయరంగంలో సాధించిన లక్ష్యాలు:**

హారిత విప్లవం దేశ వ్యవసాయ రంగంలో అనేక మౌళిలమైన మార్పులను మరియు విశిష్టమైన వ్యవసాయాభివృద్ధిని కలిగించింది. 1950-51వ సంవత్సరంలో 118 మిలియన్ హెక్టార్లు ఉన్న నికర సేద్యపు భూమి 1990-91 వ సంవత్సరం నాటికి 142 మిలియన్ హాక్టార్లుకు అంటే 24 మిలియన్ హెక్టార్లు అధికంగా పెరిగింది. నీటి పారుదల రంగం అద్బుతంగా పురోగమించింది. 1950-51 లో 22 మిలియన్ హెక్టార్లున్న నీటి పారుదల వసతిగల భూమి 1990-91 నాటికి 62 మిలియన్ హెక్టార్లకు అనగా 40 మిలియన్ హెక్టార్లు పెరిగింది.

**చారిత్ర కారుల దృక్పథం:**

భారతదేశ చరిత్రలో వచ్చిన వ్యవసాయ రంగ పరిణామాలను ఇలా పేర్కొనవచ్చు." భారతదేశములో క్రీ.పూ 1000 నుండి మెల్లగా విస్తరించిన ఇనుము పరిజ్నానం ప్రజల జీవన విధానంలో తూర్పునకు బాటలు వేసింది. ఇనుప గొడ్డలి సహాయంతో దట్టమైన ఆడవులతో నిండిన గంగాలోయ ప్రాంతాన్ని వ్యవసాయం కోసం సిద్ధం చేయగలిగారు. స్థిరమైన వ్యవసాయం విస్తరించడం, వాణిజ్య నగరాలు అభివృద్ధి చెందడం, బలమైన రాజ్యాల ఆవిర్భావం ప్రజల జీవితాలలో గణనీయమైన మార్పులు తీసుకొచ్చాయి. వారి అవసరాలు మరియు ప్రాపంచిక ధృక్పధంలో కూడా మార్పులు వచ్చాయి.

**ముగింపు**

ఈ అధ్యాయం భారత దేశంలో వ్యవసాయ రంగం పూర్వాపరాలు,వ్యవసాయంలోని రకాలు, ఆహారభద్రత, స్వాతంత్యానికి పూర్వపు పరిస్తితులు-కరువు వ్యవసాయ రంగం ఉత్పత్తులు, భరత దేశం సాధించిన లక్ష్యలు, వ్యవసాయ రంగం-జంతు సంపద, వ్యవసాయ రంగ నేపధ్యంవంటి అంశాలను దిజ్మాత్రంగా పేర్కొనడం జరిగింది. చారిత్రక పరినామ క్రమమలో రైతు ఎలా రూపు దాల్చాడో, నేడు ఏ స్థితిలో ఉన్నాడో సోదాహరణంగా సవివరంగా పేర్కోనడం జరిగింది. సిద్ధాంత గ్రంథానికి ఇది మొదటి అధ్యాయం కాబట్టి చారిత్రక దృక్పథంతో అనేక వ్యవసాయరంగంలో పేర్కొన్న వివిధాంశాల మోలంగా తీకు

ఎంతో చరిత్ర ఉన్నదని, దాన్ని మనం గుర్తించి రైతును, రైతు వృత్తిని గుర్తించి గౌరవించాలని ప్రతి పాదించడం జరిగింది. మనం ఎంత సేవచేసినా రైతు రుణం తీర్చుకోలేమని గట్టిగా చెప్పడం జరిగింది.